RNI NO.TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 2 సంచిక : 264 ఆదివారం జూలై 20 2025, పేజీలు - 4 వేల : 2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH

# ఆ తహసిల్దార్ ఆఫీస్ లో అవినీతి రాజ్యం ఏలుతుంది

◆గవర్నమెంట్ ఆఫీసులలో ఏసీబీ దాడులు జరుగుతున్న, రోజురోజుకు పెరుగుతున్న అవినీతి

◆తహసీల్దార్ కార్యాలయంలో అవినీతి రాజ్యం పని కావాలంటే ముడుపులు తప్పనిసరి..!

◆జిరాక్స్ సెంటర్ ల నిర్వహకులతో కుమ్మక్కై ఇష్టారీతిన పైసా వసూల్

◆జిరాక్స్ సెంటర్ ల వద్దకు వెళ్ళి ముడుపులు సమర్పించుకొని అక్కడ అప్లికేషన్ ఇస్తేనే పనులు.

◆భూమి ఎక్కువ ఉంటే ఒక ఎకరానికి వెయ్యి రూపాయల చొప్పున డిమాండ్.

◆కుటుంబ సభ్యుల ధృవీకరణ పత్రం కావాలంటే మూడు వేలు తప్పనిసరి ఎంక్వయిరీ కి వెళ్తే కచ్చితంగా వెయ్యి రూపాయలు ఇవ్వాల్సిందే.

◆ఇవ్వకపోతే అప్లికేషన్ రిజెక్ట్ చేస్తామని బెదిరిస్తున్నారని వాపోతున్నారు.

◆అధికారుల చేతుల్లో లంచం లేకుండా ముందుకు సాగటం లేదు.


◆పాస్ బుక్ లు తనిఖీ చేస్తే ఆ అవినీతి తిమింగలం బండారం అంతా బయటకు వస్తుంది.

◆చనిపోయిన వ్యక్తులనే సాక్షాలుగా సంతకాలు కూడా పెట్టించడంలో ఎమ్మార్వో స్టైలే వేరు.

◆కంప్యూటర్ ఆపరేటర్, ఆర్ఐ దగ్గర నుంచి మొదలుపెడితే ఎమ్మార్వో దాకా దొరికినంత దోచుకోవడం..




మనప్రజాప్రతినిధి//తెలుగు దినపత్రిక /తిరుమలాయపాలెం, జులై 20:ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండల తహసీల్దార్ కార్యాలయంలో అవినీతి రాజ్యమేలుతుంది. తిరుమలయపాలెం మండలంలో రెచ్చిపోతున్న ఆ తహసీల్దార్ అతనికి అడ్డు చెప్పే వాళ్ళు లేరా ఇంకా చెప్పకపోతే ఆగడాలు మితిమీరి అవినీతికి అడ్డగా మారిన ఆ తిమింగలాన్ని ఏం చేస్తారు గతంలో నగర పరిధి మండలాల్లో అక్రమార్కులకు గట్టిగానే




సహకరించినట్లు సమాచారం అందిన కాడికి దండుకొని అక్రమాలకు పాల్పడితే తహసీల్దారిపై విజిలెన్స్ దృష్టి సారించాలని ప్రజలలో పెద్ద ఎత్తున గుసగుసలు , ఆ ఎమ్మార్వో నేరుగా మాట్లాడడు అతనికి మధ్యలో ఒక మధ్యవర్తితో సెటిల్మెంట్ ఎవరు ఫోన్ చేసినా ఆ అవినీతి తిమింగలం ఆగడాలకు అడ్డుకట్ట వెయ్యకుండా మధ్యవర్తితో బేరసారాలు




అక్కడ అటెండర్ కానుంచి కంప్యూటర్ ఆపరేటర్ వరకు ముట్ట చెప్తేనే తప్ప లేకపోతే సర్టిఫికెట్లు కావు.
లబ్ధిదారులు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది.
సర్టిఫికెట్ల కోసం లబ్ధిదారుల పాట్లు, కార్యాలయం ముందు పడి గాపులు
అన్నదమ్ములది అయినా, తల్లిదండ్రులైన భూమికి సంబంధించిన డాక్యుమెంట్స్ కదలాలంటే ముడుపులు చెల్లించాల్సిందే.
ఫ్యామిలీ సర్టిఫికెట్ లో పేర్లు సరిగా లేకపోయినా అక్కడ లంచం తోనే పని జరుగుతుంది.
ముక్కు మీద వేలేసుకుంటున్న, తిరుమలయపాలెం మండల ప్రజలు
ఎవరికి చెప్పాలో తెలియక సతమతమవుతున్న ప్రజలు.
అధికారుల నిర్లక్ష్యం, మధ్యవర్తుల అక్రమాలు పెరిగిపోయాయి



# పని కావాలంటే ముడుపులు తప్పనిసరి..!

మొదటి పేజీ తరువాయి

-అక్కడ అటెండర్ కానుంచి కంప్యూటర్ ఆపరేటర్ వరకు ముట్ట చెప్తేనే తప్ప లేకపోతే సర్టిఫికెట్లు కావు.

-లబ్ధిదారులు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది.

-సర్టిఫికెట్ల కోసం లబ్ధిదారుల పాట్లు, కార్యాలయం ముందు పడి గాపులు

-అన్నదమ్ములది అయినా, తల్లిదండ్రులైన భూమికి సంబంధించిన డాక్యుమెంట్స్ కదలాలంటే ముడుపులు చెల్లించాల్సిందే.


-ఫ్యామిలీ సర్టిఫికెట్ లో పేర్లు సరిగా లేకపోయినా అక్కడ లంచం తోనే పని జరుగుతుంది.

-ముక్కు మీద వేలేసుకుంటున్న, తిరుమలయపాలెం మండల ప్రజలు

-ఎవరికి చెప్పాలో తెలియక సతమతమవుతున్న ప్రజలు.


-అధికారుల నిర్లక్ష్యం, మధ్యవర్తుల అక్రమాలు పెరిగిపోయాయి






ప్రజలకు ఏ చిన్న పని కావాలన్నా తహసీల్దార్ కార్యాలయానికి వెళ్ళాల్సిందే. కానీ అదే తహసీల్దార్ కార్యాలయం అవినీతిలో కూరుకుపోయింది. కొంతమంది ప్రైవేటు వ్యక్తులు గుంపుగా ఏర్పడి ఆఫీసు బయట జిరాక్స్ సెంటర్ ల నిర్వహకులతో కుమ్మక్కై ఇష్టారీతిన వసూళ్లు చేస్తున్నారు. నేరుగా ఆఫీసుకి వెళ్ళి అప్లికేషన్ పెడితే పనులు కావట్లేదని, బయట ఉన్న జిరాక్స్ సెంటర్ ల వద్దకు వెళ్ళి ముడుపులు సమర్పించుకొని అక్కడ అప్లికేషన్ ఇస్తేనే పనులు జరుగుతున్నాయని ప్రజలు చెప్తున్నారు. కుటుంబ సభ్యుల ధృవీకరణ పత్రం కావాలంటే మూడు వేలు తప్పనిసరిగా ఇవ్వాల్సిన పరిస్థితి నెలకొంది. అదే రేషన్ కార్డ్ కోసం అయితే లెక్కే లేదు. రేషన్ కార్డు కొరకు అప్లై చేసుకుంటే భూమి ఎక్కువ ఉంటే ఒక ఎకరానికి వెయ్యి రూపాయల చొప్పున డిమాండ్ చేస్తున్నారు. అలా ఎన్ని ఎకరాలు ఉన్నవారికి అయినా రేషన్ కార్డ్ ఇస్తున్నారు. కళ్యాణ లక్ష్మి మరియు రేషన్ కార్డుల కోసం ప్రైవేట్ వ్యక్తులు, కింది స్థాయి సిబ్బందే ఎంక్వయిరీ కి వెళ్తున్నారు. ఎంక్వయిరీ కి వెళ్తే కచ్చితంగా వెయ్యి రూపాయలు ఇవ్వాల్సిందే అని, ఇవ్వకపోతే అప్లికేషన్ రిజెక్ట్ చేస్తామని బెదిరిస్తున్నారని వాపోతున్నారు. ప్రభుత్వం ఉచితంగా అందించాలను కున్న సేవలు, అధికారుల చేతుల్లో లంచం లేకుండా ముందుకు సాగటం లేదు. ఇది ఒక్క రోజు సమస్య కాదని, ఎన్నో నెలలుగా ఇదే జరుగుతోందని, అధికారుల నిర్లక్ష్యం, మధ్యవర్తుల అక్రమాలు పెరిగిపోయాయి. ప్రజలు అనవసరంగా ఇబ్బందులు పడుతున్నారు. పై





అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేస్తున్నారు. అవినీతి ఆరోపణలపై అధికారులు స్పందించాల్సిన అవసరం ఉందని, అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రజలకు న్యాయం దూరంగా మారకుండా, సంబంధిత శాఖలు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. మరో కథనం 2 అతి త్వరలో మీ ముందుకు (మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రికలో)

## జప్తి నాచారం పాఠశాలలో బోనాల పండుగ సంబరాలు

ప్రజాప్రతినిధి//కొండపాక మండల్:విద్యార్థిని విద్యార్థులకు చిన్ననాటి నుండి మన సంస్కృతి సాంప్రదాయాలపై అవగాహన బోనం నెత్తిన పెట్టుకొని వేషధారణలో చిన్నారులుప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచడమే లక్ష్యంగా ప్రచారం హెచ్ఎం నర్సింహులు ప్రాథమిక పాఠశాల జప్తి నాచారం విద్యార్థులు శనివారం పోచమ్మ బోనాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం మాట్లాడుతూ... పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థిని విద్యార్థులకు చిన్ననాటి నుండే మన సాంస్కృతి సాంప్రదాయాలపై అవగాహన కలుగుతుందన్నారు. కార్యక్రమంలో భాగంగా చిన్నారులు బోనం నెత్తిన పెట్టుకొని వేషధారణలో గ్రామ విధుల వెంట విద్యార్థుల తల్లిదండ్రులతో అమ్మవారికి బోనం సమర్పించారు. 2023/24 12 మంది విద్యార్థులు ఉండేవారు, 2024/25 విద్యార్థులు ఉండేరు, ఇప్పుడు 2025/26 సంవత్సరంలో 47 విద్యార్థుల అయ్యారు, సర్కార్ బడిలో విద్యార్థుల సంఖ్య పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించింది అన్నారు. సర్కార్ స్కూళ్లలో చదవడం ద్వారా ఉపయోగాలు, అనుభవ ఉజ్జులైన టీచర్స్, ఉచిత యూనిఫాం, పుస్తకాలు, మధ్యాహ్నం భోజనం ఇలా అన్ని ప్రయోజనాలు ప్రజలకు వివరిస్తూ ప్రైవేటు కు దీటుగా ప్రభుత్వ స్కూల్స్ ఉపాధ్యాయులు ప్రచారం చేశామన్నారు. బడిబాట కార్యక్రమం భాగంగా విద్యార్థుల తల్లిదండ్రులకు చెబుతూ గవర్నమెంట్ బడిలో విద్యార్థులు చేర్పించేలా ప్రోత్సహించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో కల్పిస్తున్న అన్ని మెరుగైన సౌకర్యాలను అలాగే ఉన్నత విద్యలు చదివిన ఉపాధ్యాయులు బోధిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు తోపాటు తదితరులు పాల్గొన్నారు.